235) పాడి

ప॥ ఇహపరసాధన మీతలపు । సహజజ్ఞానికి సత మీతలపు ॥

చ॥ సిరులు ముంగిటను జిగి దడబడగా । హరిని మఱపనిది యది దలపు ।
సరి గాంత లెదుట సందడిగొనగా । తిరమయి భ్రమయనిదే తలపు ॥

చ॥ వొడలి వయోమద ముప్పతిల్లినను । అడచి మెలంగుట యది దలపు ।
కడగుచు సుఖదుఃఖములు ముంచినను । జడియని నామస్మరణమే తలపు ॥

చ॥ మతి సంసారపుమాయ గప్పినను । అతికాంక్ష జొరనిదది తలపు ।
గతియై శ్రీవేంకటపతి గాచిన । సతతము నితనిశరణమే తలపు ॥